



# కరపత్రం

SINCE 2014

గురువారం జనవరి 1, 2025 | సంపుటి : 2 | సంచిక : 87 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4


## రికార్డు స్థాయిలో మద్యం అమ్మకాలు



హైదరాబాద్:
తెలంగాణ రాష్ట్రంలో న్యూ ఇయర్ జోష్ లిక్కర్ అమ్మకాల ద్వారా స్పష్టంగా కనబడుతోంది. రికార్డుస్థాయిలో లిక్కర్ అమ్మకాలు జరిగాయి. ఈ క్రమంలోనే గత ఏడాది రికార్డును ఈ ఏడాది అమ్మకాలు దాటేశాయి. ఇప్పటికే రూ. 5 వేల కోట్లు లిక్కర్ సేల్స్ జరిగినట్లు అధికారులు తెలిపారు. కొత్త మద్యం పాలసీతో రికార్డు స్థాయిలో అమ్మకాలు జరిగాయి. ఈరాత్రి అమ్మకాల తర్వాత మరింతగా లిక్కర సేల్స్ పెరగనున్నాయి. గత ఏడాదితో పోలిస్తే ఇప్పటికే వెయ్యి కోట్లు అదనంగా మద్యం అమ్మకాలు జరగడం గమనార్హం.

## హైదరాబాద్‌లో న్యూఇయర్ వేడుకలు..

### పాల్గొన్న సీఎం రేవంత్, సినీనటుడు మనోజ్



- హైదరాబాద్‌లో ఘనంగా న్యూఇయర్ వేడుకలు
- బేగంపేట ఐఏఎస్ క్లబ్‌లో సీఎం రేవంత్ హాజరు
- ప్రజలకు సీఎం నూతన సంవత్సర శుభాకాంక్షలు
- కార్యక్రమంలో సీఎస్ రామకృష్ణారావు, సీనియర్ ఐఏఎస్‌లు
- రాయదుర్గం మై హెూం భూజాలో మనోజ్ సందడి
- డైలాగ్‌లు, డ్యాన్స్‌తో యువతలో జోష్
- నగరవాసులకు సీపీ సజ్జనార్ న్యూఇయర్ విషెస్
- ప్రజల సహకారంతోనే నేరాల నియంత్రణ: సజ్జనార్
- నూతన సంవత్సరంలోనూ పోలీసుల సేవలు కొనసాగింపు
- నగరంలో విస్తృత డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు
- పలు ప్రాంతాల్లో పోలీసుల కఠిన తనిఖీలు
- ఐటీ కారిడార్, ఓఆర్ఆర్ వద్ద ప్రత్యేక చెక్‌లు
- పార్టీలకు క్యాబ్‌లు వినియోగించాలని పోలీసుల సూచన

హైదరాబాద్:
బేగంపేటలోని ఐఏఎస్ ఆఫీసర్స్ అసోసియేషన్ క్లబ్‌లో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా సీఎం రేవంత్‌రెడ్డి హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పలువురు సీనియర్ ఐఏఎస్ అధికారులు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

**రాయదుర్గంలో సినీనటుడు మనోజ్ సందడి**

రాయదుర్గం మై హెూం భూజాలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో సినీనటుడు మనోజ్ పాల్గొని సందడి చేశారు. ప్రజలకు ఆయన శుభాకాంక్షలు చెప్పారు. సినిమా డైలాగ్‌లు చెప్పి, డ్యాన్స్ చేసి యువతలో జోష్ నింపారు.

**నగరవాసులకు సీపీ సజ్జనార్ విషెస్**

హైదరాబాద్ సీపీ సజ్జనార్ నగర వాసులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నేరాల నియంత్రణలో గతేడాది ప్రజల నుంచి మంచి సహకారం ఉందని పేర్కొన్నారు. ఈ ఏడాది కూడా ఉండాలని ఆకాంక్షించారు. ప్రజల కోసమే పోలీసులు పనిచేస్తున్నారని.. తాము ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని వివరించారు. నూతన సంవత్సరంలో అందరికీ ఆయురారోగ్యాలు ఉండాలని ఆకాంక్షించారు. సచివాలయం సమీపంలో న్యూఇయర్ వేడుకలు చేసుకుంటున్న వారికి సజ్జనార్ శుభాకాంక్షలు తెలిపారు.

**నగరంలో విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు**

నూతన సంవత్సర వేడుకల వేళ కొంతమంది నగరవాసులు మద్యం తాగి వాహనాలు నడుపుతూ పోలీసులకు పట్టుబడుతున్నారు. తార్నాక, హబ్సిగూడ, నాచారం, మల్లాపూర్, మియాపూర్, చందానగర్, నాంపల్లి, కూకట్‌పల్లి తదితర ప్రాంతాల్లో పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. పార్టీలకు వెళ్లేవారు డ్రైవర్‌ను ఏర్పాటు చేసుకోవాలని, లేదా క్యాబ్‌లను ఆశ్రయించాలని సూచిస్తున్నారు. ఐటీ కారిడార్, గచ్చిబౌలి, రాయదుర్గం, మాదాపూర్ పోలీసు స్టేషన్ పరిధిలో 15 చోట్ల డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. నార్సింగి ఓఆర్ఆర్ టోల్‌గేట్ వద్ద పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఆ తర్వాతే ఓఆర్ఆర్ పైకి వాహనాలను అనుమతిస్తున్నారు



## కాంగ్రెస్ ముక్త భారత్ కోసం కృషి

### మా తదుపరి లక్ష్యం తెలంగాణయే: బండి

హైదరాబాద్,డిసెంబర్31(ఆర్ఎన్ఎ):
బెంగాల్, తమిళనాడు ఎన్నికల తరువాత బీజేపీ జాతీయ నాయకత్వం తెలంగాణపైనే దృష్టి సారించబోతుందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

2 లో

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

### మానకొండూరులో కవిత నిరసన ప్రదర్శన



2లో..

కరీంనగర్,డిసెంబర్31 :
తెలంగాణ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత డిమాండ్ చేశారు. ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు, పింఛను, 250 గజాల స్థలం ఇస్తామని హామీలు ఇచ్చి నిలబెట్టుకోలేకపోయారని విమర్శించారు. కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలంలో ఆమె నిరసన ప్రదర్శన చేపట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమకారులకు నివాస స్థలాలు ఇచ్చేవరకు తమ పోరాటం ఆగదని కవిత తెలిపారు. పార్టీ నుంచి బయటకు వచ్చిత తర్వాత కవిత మరింత దూకుడు పెంచారు. ప్రజల్లో తిరగాలని, వారి సమస్యలు తెలుసుకోవాలని నిర్ణయించారు. అందుకే 'జనం బాట' పేరుతో పర్యటన ప్రారంభించి పలు జిల్లాలో పర్యటిస్తున్నారు.



## యూట్యూబర్ అన్వేష్‌పై కేసు నమోదు

హైదరాబాద్:
యూట్యూబర్ అన్వేష్‌పై కేసు నమోదైంది. ఇటీవల సోషల్ మీడియాలో ఆయన వివాదాస్పద వ్యాఖ్యలు చేశారంటూ సినీనటి కరాటే కల్యాణి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అభ్యంతర కంటెంట్ ప్రచారం చేశారని అందులో పేర్కొన్నారు. దీంతో అన్వేష్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు.

## నో షార్ట్‌కట్స్.. నో స్మార్ట్

### న్యూ ఇయర్ వేళ తాగి డ్రైవ్ చేస్తే ఉపేక్ష లేదు

- నగరంలో 120 ప్రాంతాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు
- పట్టుబడితే భారీ జరిమానా, వాహనం సీజ్, జైలు శిక్ష
- తనిఖీలు జనవరి తొలి వారం వరకు కొనసాగింపు
- చక్రవ్యూహం నుంచి తప్పించుకునే అవకాశం లేదు
- ర్యాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్‌పై కఠిన చర్యలు
- బహిరంగ న్యూసెన్స్ చేస్తే చట్టపరమైన చర్యలు
- మద్యం సేవించిన వారు క్యాబ్ లేదా డ్రైవర్ సేవలు వినియోగించాలి






2లో..

హైదరాబాద్:
న్యూ ఇయర్ వేడుకల వేళ మందుబాబులకు మరోసారి హెచ్చరికలు జారీ చేశారు హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్. మద్యం తాగి వాహనాలు నడుపుతూ రోడ్లపైకి వస్తే ఉపేక్షించేది లేదన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చక్రవ్యూహంలో దొరికితే డైరెక్ట్ చంచల్‌గూడ జైలుకే వెళ్తారు అని హెచ్చరించారు. న్యూ ఇయర్ వేడుకల నేపథ్యంలో మరోసారి వీసీ సజ్జనార్ స్పందిస్తూ.. నగరంలోని 120 ప్రాంతాల్లో ఈరోజు రాత్రి ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ఉంటాయన్నారు.




2లో..

## గోదావరి జలాల్లో 968 టీఎంసీల పరిరక్షణకు చిత్తశుద్ధితో పని చేస్తున్నాం

హైదరాబాద్:
పోలవరం నుంచి గోదావరి జలాల మళ్లింపునకు ఏపీ సర్కారు ప్రయత్నాల ద ృష్ట్యా రాష్ట్ర హక్కుల కోసం పోరాడుతున్నామని తెలంగాణ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వపరంగా, చట్టపరంగా అన్ని రకాలుగా చర్యలు చేపట్టామని చెప్పారు. "బనకచర్ల, నల్లమలసాగర్ ప్రాజెక్టులు నిబంధనలకు విరుద్ధమని చెప్పాం. ట్రైబ్యునల్ తీర్పులు, చట్టాలు, జలసంఘం మార్గదర్శకాలకు విరుద్ధం. ఎలాంటి అనుమతులు ఇవ్వొద్దని కేంద్రానికి లేఖలు రాశాం. రాష్ట్ర చర్యలతో పర్యావరణ శాఖ ఏపీ ప్రతిపాదనను వెనక్కి పంపింది. కేంద్ర జలశక్తిశాఖ, కేంద్ర జల సంఘం అభ్యంతరాలు తెలిపాయి.

## యూరియా సరఫరాపై నిరంతర పర్యవేక్షణ

- రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో సమృద్ధిగా నిల్వలు
- రైతులలో అనవసర ఆందోళనలు సృష్టించే ప్రయత్నాలు
- రబీకి అవసరమైన 10.40 లక్షల టన్నులు యూరియా
- ఇప్పటికే 4 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా
- లక్ష టన్నులు అదనంగా యూరియా కొనుగోలు చేసిన రైతులు
- యాప్ అమలు చేస్తున్న జిల్లాలలో ఎటువంటి ఇబ్బందులు లేవు
- యాప్ పై దుష్ప్రచారం చేస్తూ తప్పుదోవ పట్టించే యత్నం
- యూరియా పంపిణీపై వ్యవసాశాఖ మంత్రి తుమ్మల వివరణ



2లో..

హైదరాబాద్,డిసెంబర్31 :
రాష్ట్రంలో ఎరువుల సరఫరాపై ప్రభుత్వం నిరంతర పర్యవేక్షణ చేపడుతోందని, అన్ని జిల్లాల్లో సమృద్ధిగా నిల్వలు ఉన్నప్పటికీ రైతులలో అనవసర ఆందోళనలు సృష్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.బీ సీజన్‌కు అవసరమైన మొత్తం 10.40 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాలో ఇప్పటికే సుమారు 4 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు సరఫరా చేసినట్లు మంత్రి తెలిపారు. గత సంవత్సరం డిసెంబర్ నెల అమ్మకాలతో పోలిస్తే, ఈ డిసెంబర్‌లో రైతులు లక్ష మెట్రిక్ టన్నుల మేరకు అదనంగా యూరియా కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో గత ఏడాది రబీ సీజన్‌లో 79.54 లక్షల ఎకరాల్లో పంటలు సాగవగా, ఈ సంవత్సరం ఇప్పటివరకు 13.89 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగైనట్లు అధికారులు మంత్రికి వివరించారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్ న్యూస్

### పెండింగ్ బిల్లుల కోసం 713 కోట్లు విడుదల

హైదరాబాద్,డిసెంబర్31:
ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. ప్రభుత్వ ఉద్యోగుల పెండింగ్ బిల్లుల కోసం 713 కోట్ల రూపాయలు విడుదల చేసింది. డిసెంబర్ మాసానికి సంబంధించిన బిల్లుల విడుదలకు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఆదేశాలు ఇచ్చారు. ఈ నేపథ్యంలోనే ఆర్థిక శాఖ ద్వారా బుధవారం 713 కోట్ల రూపాయల బిల్లులు విడుదల అయ్యాయి. ఉద్యోగ సంఘాలకు ప్రతినెల 700 కోట్ల రూపాయలు విడుదల చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. జూన్ నెలాఖరులో183 కోట్ల రూపాయలు విడుదల చేసింది. ఆగస్టు నుంచి ప్రతినెల కనీసం 700 కోట్ల రూపాయల చొప్పున విడుదల చేస్తోంది. విడుదలైన బిల్లుల్లో గ్రాట్యూటీ, జీపీఎఫ్, సరెండర్ లీవ్, అడ్వాన్స్‌లు ఉన్నాయి.

## కాంగ్రెస్ విధానాలతో నేతన్నలకు అన్యాయం


### బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



సిరిసిల్ల,డిసెంబర్31 :
కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలతో నేత కార్మికులకు అన్యాయం జరుగుతున్నదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. సిరిసిల్ల అపారెల్ పార్క్‌ను పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. అపారెల్ పార్క్‌లో తమ హయాంలో వచ్చిన రెండు పరిశ్రమలు మినహా ఇప్పటివరకు కొత్తగా ఒక్కటీ రాలేదని చెప్పారు. మిగతాది 2లో

## కోర్టుకు ఐబొమ్మ రవి కస్టడీ రిపోర్టు

### డాలర్ల రూపంలో మూవీ ప్రింట్లకు చెల్లింపులు




2లో..

హైదరాబాద్,డిసెంబర్31 :
ఐబొమ్మ రవి కస్టడీ రిపోర్టును పోలీసులు బుధవారం కోర్టుకు సమర్పించారు. అందులో కీలక అంశాలు వెలుగులోకి వచ్చాయి. రెండు రకాలుగా సినిమా ప్రింట్‌ను రవి కొనుగోలు చేశారు. నార్మల్ ప్రింట్‌కు 100 డాలర్లు, హెచ్‌డీ ప్రింట్‌కు 200 డాలర్లు చెల్లించాడు. అతడికి సంబంధించిన ఏడు ఖాతాలను పోలీసులు గుర్తించారు. వాటిలో రూ.13.40 కోట్ల నగదు ఉన్నట్లు పోలీసులు కనుగొన్నారు. బెట్టింగ్ యాడ్‌ల ద్వారా రూ.1.78 కోట్లు కూడబెట్టినట్లు గుర్తించారు. ఇక ఐబొమ్మ రవి సోదరి చంద్రికకు రూ. 90 లక్షల నగదు పంపినట్లు పోలీసులు అతడి ద్వారా తెలుసుకున్నారు.

కరపత్రం
తెలుగు దిన పత్రిక
గురువారం జనవరి 1 2025

## యూట్యూబర్ అన్వేష్‌పై కేసు నమోదు

మొదటిపేజీ తరువాయి
అన్వేష్‌పై ఖమ్మంలోని ఖానాపురంహవేలి ఠాణాలోనూ ఇప్పటికే కేసు నమోదైంది. ఇన్‌స్పెక్టర్ భానుప్రకాశ్ కథనం మేరకు.. విశాఖపట్టణానికి చెందిన అన్వేష్ అనే యువకుడు విదేశాల్లో ఉంటూ యూట్యూబ్ ఛానల్ నిర్వహిస్తున్నాడు. భక్తుల మనోభావాలు దెబ్బతినేలా హిందువులు పూజించే సీతాదేవి, ద్రౌపదీదేవిలపట్ల అసభ్యంగా ఇటీవల అతడు వీడియో విడుదల చేశాడు. దానవాయిగూడేనికి చెందిన జి.సత్యనారాయణరావు అనే వ్యక్తి ఆదివారం రాత్రి ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఇన్‌స్పెక్టర్ వివరించారు.ు

## నో షార్ట్‌కట్స్..నో స్మార్ట్ మూవ్స్

మొదటిపేజీ తరువాయి
మద్యం తాగి పట్టుబడితే భారీ జరిమానా, వాహనాలను జప్తు, జైలు శిక్ష, డ్రైవింగ్ లైసెన్స్ రద్దుచేస్తామని తెలిపారు. ఈ తనిఖీలు కేవలం ఈ రోజుకే పరిమితం కాకుండా జనవరి మొదటి వారం అంతా కొనసాగుతాయని అధికారులు వెల్లడించారు. తనిఖీల్లో మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడితే భారీ జరిమానా విధించడంతో పాటు, వాహనాన్ని సీజ్ చేస్తామని, అలాగే కోర్టు ద్వారా జైలు శిక్ష, డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేసే ప్రక్రియను చేపడతామని హెచ్చరించారు.
ర్యాష్ డ్రైవింగ్, బహిరంగ ప్రదేశాల్లో న్యూసెన్స్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వార్నింగ్ ఇచ్చారు. చక్రవ్యూహంతో సిటీలో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు జరుగుతాయి. చక్రవ్యూహం నుంచి ఎవరూ తప్పించుకోలేరు. చక్రవ్యూహంలో దొరికితే డైరెక్ట్ చంచల్‌గూడ జైలుకే వెళ్తారు. తాగి డ్రైవింగ్ చేస్తే నో షార్ట్ కట్స్.. నో స్మార్ట్ మూవ్స్ అంటూ హెచ్చరించారు.
అలాగే, కేవలం డ్రంక్ అండ్ డ్రైవ్ మాత్రమే కాకుండా అతివేగంగా వాహనాలు నడపడం, ట్రిపుల్ రైడింగ్ చేయడం, బహిరంగ ప్రదేశాల్లో నలుగురికి ఇబ్బంది కలిగించేలా న్యూసెన్స్ చేయడం వంటి పనులకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు తెలిపారు. మద్యం సేవించిన వారు బాధ్యతాయుతంగా వ్యవహరించి, స్వయంగా డ్రైవింగ్ చేయకుండా క్యాబ్ సేవలను లేదా డ్రైవర్లను ఆశ్రయించాలని సూచించారు. కొత్త సంవత్సర వేడుకలను ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులు, బంధు మిత్రులతో కలిసి క్షేమంగా, సంతోషంగా జరుపుకోవాలని పోలీస్ యంత్రాంగం కోరింది. ర్యాష్ డ్రైవింగ్, బహిరంగ ప్రదేశాల్లో న్యూసెన్స్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## యూరియా సరఫరాపై నిరంతర పర్యవేక్షణ

మొదటిపేజీ తరువాయి
ఇందులో ప్రధాన పంటలైన వరి 3.94 లక్షల ఎకరాల్లో నాట్లు పూర్తవగా, మొక్కజొన్న 5.45 లక్షల ఎకరాల్లో సాగైనట్లు తెలిపారు. ప్రస్తుతం దుక్కిలో వేసుకునే డి.ఏ.పీ మరియు కాంప్లెక్స్ ఎరువులను రైతులు అధికంగా కొనుగోలు చేస్తున్నారని, మొక్కజొన్న సాగు చేస్తున్న జిల్లాలలో మరియు కొన్నిచోట్ల రైతులు ముందస్తు జాగ్రత్తగా యూరియా బస్తాలు కూడా కొనుగోలు చేస్తున్నారని మంత్రి చెప్పారు. అయితే ముందుగానే అవసరమైన మేరకు ఎరువులను రాష్ట్రానికి తెప్పించి నిల్వ ఉంచినందున రైతులకు ఎక్కడా కొరత లేకుండా సరఫరా చేస్తున్నామని స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు 2 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు ఉన్నాయని, ఇప్పటికే రైతులకు సుమారు 4 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను పంపిణీ చేసినట్లు మంత్రి వెల్లడించారు. సొసైటీకి గానీ, రిటైల్ షాప్‌కు గానీ వచ్చే ప్రతి రైతుకూ యూరియా బస్తాలు అందుతున్నాయని చెప్పారు. మండల అధికారులు, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు, సహాయ సంచాలకులు అన్ని మండలాల్లో విస్తృతంగా పర్యటిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా యూరియా సరఫరా చేయాలని మంత్రి ఆదేశించారు. డీలర్ల వద్ద ఉన్న నిల్వల సమాచారాన్ని ఎప్పటికప్పుడు రైతులకు తెలియజేయాలని, అందరూ ఒకే కేంద్రానికి వచ్చి ఇబ్బందులు పడకుండా మండలాల్లో ఉన్న అన్ని రిటైల్ కేంద్రాల్లో యూరియా అందుబాటులో ఉంచాలని సూచించారు. ఊాప్ అమలవుతున్న జిల్లాలలో యూరియా సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తడం లేదని మంత్రి తెలిపారు. ఇప్పటివరకు 5 జిల్లాల్లో దాదాపు లక్ష మంది రైతులు యాప్ ద్వారా 3.19 లక్షల యూరియా బస్తాలు కొనుగోలు చేసినట్లు వెల్లడించారు.

## కోర్టుకు ఐబొమ్మ రవి కస్టడీ రిపోర్టు

మొదటిపేజీ తరువాయి
అయితే ఈ నగదు లావాదేవీలన్నీ ఐబొమ్మ రవి డాలర్ల రూపంలోనే చేసినట్లు గుర్తించారు. ఇక రాకేష్ అనే వ్యక్తి ద్వారా ట్రైడ్ మార్క్ లైసెన్స్, బెట్టింగ్, పైరసీ ద్వారా వచ్చిన నగదుతో రవి జల్సాలు చేసినట్లు పోలీసులు కనుగొన్నారు. హైదరాబాద్ కూకట్‌పల్లిలోనే రవి ఆఫీస్ నడిపినట్లు కస్టడీ రిపోర్టులో పోలీసులు స్పష్టం చేశారు. దాదాపు 12 రోజుల కస్టడీ అనంతరం మంగళవారం అతడిని జైలుకు పోలీసులు తరలించారు. ఈ కస్టడీలో ఐ బొమ్మ రవి కీలక అంశాలు వెల్లడించారు. వాటిని తమ కస్టడీ రిపోర్టులో పొందుపరిచిన అంశాలను కోర్టుకు పోలీసులు అందజేశారు. ఈ మొత్తంలో దాదాపు రూ. 10 కోట్లు విలాసవంతంగా గడపడానికి ఖర్చు చేశాడు. హైపబ్‌లు,వ్ స్టార్ హోటళ్లలోనే బస చేయడం ద్వారా లగ్జరీ లైఫ్ ఎంజాయి చేసినట్లు పోలీసుల విచారణలో వెల్లడించారు. ప్రస్తుతం రవి అకౌంట్‌లో రూ. 3 కోట్ల నగదును పోలీసులు ఫ్రీజ్ చేసిన సంగతి తెలిసిందే.

## కాంగ్రెస్ ముక్త భారత్ కోసం కృషి

మొదటిపేజీ తరువాయి
కుమార్ చెప్పారు. ఈసారి తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో బీజేపీ గెలుపుతో 'కాంగ్రెస్ ముక్త్ భారత్' లక్ష్యాన్ని సంపూర్ణం చేస్తామన్నారు. ఈరోజు కరీంనగర్ లో ఏర్పాటు చేసిన మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో బీజేపీ నాయకులను ఉద్దేశించి బండి సంజయ్ మాట్లాడారు. బీజేపీ కార్యకర్తల త్యాగాలు, పోరాటాలతో కమ్యూనిస్టు కంచుకోట కేరళ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ విజయ ఢంకా మోగించిందని గుర్తు చేశారు. బెంగాల్‌లో బీజేపీ కార్యకర్తల ఇళ్లను ధ్వంసం చేస్తున్నా, మహిళా మోర్చా కార్యకర్తలపై అత్యాచారం చేసినా వెనకంజ వేయకుండా అక్కడి ప్రభుత్వంపై బీజేపీ పోరాటం చేస్తోందన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు బెంగాల్ ప్రభుత్వం వెన్నులో వణుకు పుట్టిస్తున్నారని చెప్పారు. హైకమాండ్ దృష్టి అంతా తెలంగాణపైనే ఉందని.. త్వరలో కేంద్రీకృతం చేయబోతోందని స్పష్టం చేశారు. బీజేపీ అధికారంలోకి రావడాన్ని ఎవరూ ఆపలేరని ధీమా వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్ విధానాలతో నేతన్నలకు అన్యాయం

మొదటిపేజీ తరువాయి
25 వేల మంది మహిళలకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో తాము పార్క్ ఏర్పాటు చేశామని కేటీఆర్ చెప్పారు. సంక్రాంతి లోపు వర్కర్ టూ ఓనర్ పథకం లబ్దిదారులను ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేదంటే 10 వేల మందితో నిరసన కార్యక్రమం చేస్తామని హెచ్చరించారు. మా ప్రభుత్వం ఉన్నప్పుడు కార్మికులను కంటికి రెప్పలా కాపాడుకున్నామని, రూ.400 కోట్లతో అపారెల్ పార్క్ ఏర్పాటు చేసిది తామేనని గుర్తుచేశాఃరు. ఈ ప్రభుత్వం ఏమీ చేయలేదని కేటీఆర్ విమర్శించారు.

## గోదావరి జలాల్లో 968 టీఎంసీల పరిరక్షణకు చిత్తశుద్ధితో పని చేస్తున్నాం

మొదటిపేజీ తరువాయి
గోదావరి, కృషా? బోర్డులు, పోలవరం ప్రాజెక్టు అథారిటీ అభ్యంతరం తెలిపాయి. జులై భేటీలో పోలవరం, బనకచర్ల అజెండాగా చేర్చడాన్ని తిరస్కరించాం. పోలవరం, నల్లమలసాగర్ డీపీఆర్‌కు ఏపీ టెండర్లు పిలవగానే సుప్రీంలో పిటిషన్ వేశాం. పోలవరం విస్తరణ పనులను నిలిపివేసేలా ఆదేశాలు ఇవ్వాలని పిటిషన్‌లో కోరాం. గోదావరి జలాల్లో 968 టీఎంసీల పరిరక్షణకు చిత్తశుద్ధితో పని చేస్తున్నాం. కేటాయించని వరదజలాలపై 2 రాష్ట్రాలను సంప్రదించాల్సిందే" అని ఉత్తమ్ తెలిపారు.

# ఆస్తుల కోసమే కెసిఆర్ కుటుంబంలో పంచాయితీ

## పదేండ్ల కాలంలో పనిచేయకుండా అప్పులు చేశారు

**-ఎటిసి సెంటర్లకు మంత్రి వివేక్ శంకుస్థాపన**

ఆస్తుల కోసమే బిఆర్ఎస్ అధినేత,మాజీ సీఎం కేసీఆర్ కుటుంబంలో కొట్లాట జరుగుతుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఆరోపించారు. అధికారంలో ఉన్న పదేండ్ల కాలంలో ఒక్క పైసా పని చేయకుండా రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని విమర్శించారు. యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరులో నిర్మించతలపెట్టిన నూతన ఏటిసీకి ఆయన ఇవాళ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్రం ఏర్పాటైన తర్వాత బీఆర్ఎస్ సర్కార వ్యవస్థను నాశనం చేసిందని, ఇచ్చిన హామీలను కేసీఆర్ మర్చి పోయారని విమర్శించారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందన్న మంత్రి యువతకు నాణ్యమైన విద్యతోపాటు ఆధునిక నైపుణ్యం, శిక్షణ అందించాలనే లక్ష్యంతో ఐటీఐలను ఏటీసీలుగా అభివృద్ధి చేస్తున్నట్లు వివరించారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ రూ.3,622 కోట్ల నిధులు తెచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తున్నారని ప్రశంసించారు. ఇందిరమ్మ హయాంలో అమలైన సంక్షేమ పథకాలను ఇప్పుడు మళ్లీ కొనసాగిస్తున్నామని అర్హులైన ప్రతి ఒక్కరి కీ ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు బాధ్యతగా పనిచేయాలని సూచించారు.యంగ్ ఇండియా స్కూల్స్ పేదలకు వరంగా మారాయని, ఉద్యోగాలు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని మంత్రి గుర్తు చేశారు. రాసున్న రోజుల్లో కొత్త ఉద్యోగ నోటిఫికేషన్లు. విడుదల అవుతాయని యువతకు భరోసా ఇచ్చారు. ఇకపోతే త్వరలో మరిన్నీ అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ)లు ఏర్పాటు చేస్తామని మంత్రి వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు. తద్వారా గ్రామీణ ప్రాంత యువతకు ప్రోత్సాహకం అందిస్తామని చెప్పారు. తుంగతుర్తి నియోజకవర్గంలోని అడ్డగూడూరులో ఐటీఐకు మంత్రి వివేక్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వెనుకబడిన ప్రాంతంలో ఐటీఐ ఏర్పాటు కోసం భూమి పూజ చేయడం సంతోషంగా ఉందన్నారు.
గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఐటీఐలను పట్టించుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక గ్రామీణ ప్రాంత యువతకు ఉపాధి కల్పించడం కోసం ఏటీసీలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రేషన్ ద్వారా పేదలకు సన్న బియ్యం ఇస్తున్నామన్నారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇళ్లు కట్టిస్తోందని.. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని చెప్పారు. తుంగతుర్తి నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ఎమ్మెల్యే మందుల సామెల్ రూ.3622 కోట్ల నిధులు తెచ్చి తుంగతుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నాడని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో గ్రామాల కోసం ఒక్క పైసా కూడా ఖర్చుచేయకుండా వ్యవస్థని నాశనం చేశారని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ పదేళ్లు రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని విమర్శించారు. అక్రమ ఆస్తుల కోసమే కేసీఆర్ కుటుంబ సభ్యులు కొట్లాడుకుంటున్నారని అన్నారు.

# అసలు దుర్యోధన,దుశ్శాన మమతాయే

## మండిపడ్డ బిజెపి నేత సంబిత్ పాత్ర

కేంద్ర హోం మంత్రి అమిత్‌షాను దుశ్శాసనుడితో పోలుస్తూ పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ చేసిన వ్యాఖ్యలపై బీజేపీ విరుచుకుపడింది. దేశ హోం మంత్రిని బెదిరించడం ఏమిటని నిలదీసింది. పశ్చిమబెంగాల్‌కు దుర్యోధనుడు, దుశ్శాసనుడు కూడా మమతా బెనర్జీయేనని అభివర్ణించింది. ఎన్నికల సన్నాహకాలను సమీక్షించేందుకు మూడు రోజుల పర్యటనకు వచ్చిన కేంద్ర హోం మంత్రిని టీఎంసీ అధినేత్రి బెదిరించారని బీజేపీ ప్రతినిధి సంబిత్ పాత్ర తప్పుపట్టారు. తాము తలుచుకుని ఉంటే మమతా బెనర్జీని ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించిన చోటు నుంచి బయటకు అడుగు పెట్టకుండా చేసేవాళ్లమని అన్నారు. 'ఆ పని చేయకపోవడం మీ అదృష్టం' అని మమతను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. మీరు బెదిరించినది ఆమిత్‌షాను కాదని, ఇండియాను బెదిరించారని అన్నారు. వరుసగా మూడు కీలక ఎన్నికలను తృణమూల్‌కు అప్పగించి ఓటమిపాలైనా ఈసారి మాత్రం బీజేపీ మూడింట రెండు వంతుల మెజారిటీతో బెంగాల్‌లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని సంబిత్ పాత్ర ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ ఎంపీ రాజు బిస్తా మాట్లాడుతూ, హోం మంత్రి అమిత్‌షాపై మమతా బెనర్జీ చేసిన వ్యాఖ్యలు ఏమాత్రం గౌరవం లేకుండా ఉన్నాయని, ఒక ముఖ్యమంత్రి ఈ తరహాలో మాట్లాడటం సరికాదని అన్నారు. బీజేపీ కూడా ఇదే తరహా మాటలు మాట్లాడగలదని, కానీ అది తమ సిద్ధాంతం కాదని పేర్కొన్నారు. కాగా, మమతా బెనర్జీ వ్యాఖ్యలపై అమిత్‌షా ఇంతవరకూ స్పందించలేదు.బంగ్లా సరిహద్దుల నుంచి దేశంలోనికి అక్రమ చొరబాట్లకు మమతా బెనర్జీనే కారణమంటూ అమిత్‌షా మంగళవారంనాడు తప్పుపట్టారు. చొరబాట్లదార్లను తమ ఓటు బ్యాంకుగా ఆమె మార్చుకున్నారని ఆరోపించారు. సరిహద్దు ఫెన్సింగ్‌కు భూములు అడుగుతూ తాము ఏడు లేఖలు రాసినా సీఎం స్పందించలేదన్నారు. టీఎంసీ పాలనలో హింస, అవినీతి రాజ్యమేలాయని ఆరోపించారు. చొరబాట్ల సమస్య కేవలం రాష్ట్ర సమస్య కాదని, జాతీయ భద్రతకు సంబంధించిన అంశమని అన్నారు. అమిత్‌షా వ్యాఖ్యలపై మమత తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. 'బెంగాల్‌కు ఒక దుశ్శాసనుడు వచ్చారు. ఎన్నికలు దగ్గరపడే కొద్దీ దుశ్శాసన, దుర్యోధనులు కనిపించడం మొదలవుతుంది. సమాచార సేకరణ కోసం దుశ్శాసనుడు వచ్చారు. పెన్సింగ్ కోసం మమతా బెనర్జీ భూములివ్వలేదని ఇవాళ వాళ్లు చెబుతున్నారు. నేను భూములు ఇవ్వకపోతే ఏమి జరిగి ఉండేది? పేట్రాపోల్‌లో భూములు ఇచ్చింది ఎవరు? ఆండాల్‌లో భూములు ఎవరిచ్చారు?' అని మమతాబెనర్జీ ప్రశ్నించారు. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతుండటంతో ఎస్ఐఆర్ పేరుతో ప్రజలను వేధింపులకు గురిచేస్తున్నారని బీజేపీని తప్పుపట్టారు.

# ఇంటర్ మ్యాథ్స్‌లో ఇంటర్నల్స్

## వచ్చే ఏడాది నుంచి అమలుకు బోర్డు కసరత్తు

ఇంటర్మీడియెట్ మ్యాథమెటిక్స్ పరీక్షల విధానం, సిలబస్ లో ఇంటర్ బోర్డు భారీ మార్పులు చేస్తోంది. వచ్చే విద్యా సంవత్సరం నుంచి 'కొత్త లెక్క'లను అమలు చేయబోతోంది. ఇప్పటి వరకు మ్యాథ్స్ పేపర్ అంటే 75 మార్కులకు రాత పరీక్ష ఉంది. వచ్చే ఏడాది నుంచి ఇది మారనుంది. సీబీఎస్ఈ తరహాలో ఇంటర్నల్ మార్కుల విధానాన్ని తీసుకురావాలని బోర్డు నిర్ణయించింది. వచ్చే అకాడమిక్ ఇయర్ నుంచి థియరీ పరీక్షను 60 మార్కులకు కుదించనున్నారు. మిగిలిన 15 మార్కులను 'ఇంటర్నల్స్' కు కేటాయించనున్నారు. అంటే కాలేజీల చేతిలో ఈ 15 మార్కులు ఉండనున్నాయి. విద్యార్థి సామర్థ్యం, ప్రాజెక్టులు, అటెండెన్స్ వంటి అంశాల ఆధారంగా ఇంటర్నల్స్?లో మార్కులు వేస్తారు. దీంతో విద్యార్థులపై పరీక్షల ఒత్తిడి కొంత తగ్గే అవకాశం ఉంది. ఇప్పటివరకూ ఎంపీసీ, ఎంఈసీ విద్యార్థులకు మ్యాథ్స్ పేపర్ ఒకేలా ఉంది. రెండు పేపర్లకు వచ్చే 150 మార్కులను శాతంగా తీసుకొని వంద మార్కులకు కుదించారు. ఇకపై ఈ విధానానికి చెక్ పడనున్నది. ఎంఈసీ విద్యార్థులకు మ్యాథ్స్ పేపర్ ను వంద మార్కులకు నిర్వహించనున్నారు. ఎంపీసీ, ఎంఈసీ విద్యార్థులకు వేర్వేరుగా ప్రశ్నపత్రాలు రూపొందించనున్నారు. కామర్స్ బ్యాక్ గ్రౌండ్ ఉండే ఎంఈసీ వాళ్లకు వారి స్జబెక్టులకు ఉపయోగపడేలా మ్యాథ్స్ సిలబస్ ను రూపొందించనున్నారు. అలాగే, పరీక్షల విధానంతో పాటు సిలబస్ లోనూ మార్పులు జరగనున్నాయి. ప్రస్తుతం మ్యాథ్స్ బీలోనే ఎక్కువ మంది ఫెయిల్ అవుతున్నారు. దీన్ని గమనించిన ఇంటర్ బోర్డు.. మ్యాథ్స్ బీ పాఠ్య పుస్తకంలోని కొన్ని కఠినమైన చాప్టర్లను మ్యాథ్స్ ఏలోకి మార్చాలని డిసైడ్ అయింది. ఈ మార్పులన్నీ వచ్చే విద్యా సంవత్సరం నుంచే పక్కాగా అమలు కానున్నాయి.

## రాష్ట్రాన్ని గాడిలో పెట్టిన ఘనత బాబుదే: దేవినేని

కూటమి సర్కార్ పాలనలో రాష్ట్రం చీకటి పాలన నుంచి పారదర్శక పాలన దిశగా ముందుకు సాగుతోందని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ నాడు అన్ని రంగాల్లోనూ వెనుకబడిన రాష్ట్రాన్ని.. సీఎం చంద్రబాబు నాయుడు తిరిగి గాడిలో పెట్టారని చెప్పారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ.. అభివృద్ధి, సంక్షేమమే అజెండాగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం.. అమరావతి పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. పెట్టుబడులు, భారీ ప్రాజెక్టులతో పాటూ రూ.1.35 లక్షల కోట్లతో విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటయయ్యాయని గుర్తుచేశారు. అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ దిశగా అడుగులు పడుతున్నాయని తెలిపారు. అలాగే విద్య వ్యవస్థలో పెను మార్పులు చోటు చేసుకున్నాయని దేవినేని పేర్కొన్నారు.

## అగ్రంపహాడ్‌లో సమ్మక్క-సారలమ్మ జాతర అమ్మవార్లను దర్శించుకున్న ఎమ్మెల్యే

మినీ మేడారంగా పేరొందిన హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం అగ్రంపహాడ్‌లో సమ్మక్క-సారలమ్మ జాతరను విజయవంతం చేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం అగ్రంపహాడ్‌లో సమ్మక్క-సారలమ్మను ఎమ్మెల్యే దర్శించుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయంతో విధులు నిర్వహించాలని అధికారులకు సూచించారు. పారిశుద్ధ్యంలో నిర్లక్ష్యం వహించవద్దని, రహదారికి ఇరువైపులా విద్యుత్తు ద్వీపాలు ఉండేలా చూసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్రంలో యానిమల్ కంటింజెంట్

గణతంత్ర దినోత్సవంలో ఈయేడు జంతువుల పరేడ్ ప్రత్యేక ఆకర్షణ కానుంది. ఈ మేరకు కొత్తంగా ప్రయోగం చేయబోతున్నారు. దిల్లీలోని కర్తవ్యపథ్‌లో వచ్చే ఏడాది జనవరి 26న నిర్వహించనున్న గణతంత్ర దినోత్సవ వేడుకల కవాతులో ఈసారి ఓ అరుదైన కంటింజెంట్ చేరనుంది. గణతంత్ర దినోత్సవ పరేడ్ లో తొలిసారిగా యానిమల్ కంటింజెంట్ ను తీసుకురావడానికి అధికారులు చర్యలు తీసుకుంటున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. రీమౌంట్ అండ్ వెటర్నరీ కార్ప్స్ విభాగానికి చెందిన శిక్షణ పొందిన జంతువులను ఈ కవాతులో ప్రదర్శించనున్నామని అధికారులు తెలిపారు. దేశంలోనే అత్యంత సవాళ్లతో కూడిన సరిహద్దుల వద్ద భద్రత కోసం సైనికులు ఉపయోగించే బాక్ట్రియన్ జాతికి చెందిన రెండు ఒంటెలు, నాలుగు గుర్రాలు, నాలుగు డేగలు, పది స్వదేశీ జాతి ఆర్మీకి చెందిన జాగిలాలు, ఇప్పటికే సేవల్లో ఉన్న మరో ఆరు జాగిలాలు ఈ బృందంలో ఉన్నాయి.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

మొదటిపేజీ తరువాయి
అక్కడి ప్రజల సమస్యలు తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. అలాగే బీఆర్ఎస్‌పై విమర్శలు చేస్తూ ముందుకు సాగుతున్నారు. గ్రామాలు, పట్టణాలు అని తేడా లేకుండా అన్ని ప్రాంతాల్లో తిరుగుతూ రైతులు, మహిళలు, యువతతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. మరోవైపు కవితపై బీఆర్ఎస్ పార్టీ నేతల విమర్శలు కూడా కొనసాగుతూనే ఉన్నాయి. అంతేకాకుండా కవిత కొత్త పార్టీ పెట్టే ఆలోచనలో ఉన్నారంటూ ప్రచారం కూడా జరిగింది. అయితే దీనిపై కవిత స్పష్టమైన ప్రకటన చేయలేదు. మొత్తానికి 2025 సంవత్సరంలో బీఆర్ఎస్‌కు కవిత పెద్ద షాక్ ఇచ్చిందనే చెప్పుకోవచ్చు.

## శివలింగం ధ్వంసం కేసులో పురోగతి

**-నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు**

ద్రాక్షారామ శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో కపాలేశ్వర స్వామి శివలింగం ధ్వంసం కేసులో పోలీసులు పురోగతి సాధించారు. 24 గంటల్లోనే కేసును చేధించి.. నిందితుడిని అరెస్ట్ చేశారు. ఈ కేసుపై అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా మీడియాతో మాట్లాడుతూ.. ఆలయ ఉద్యోగులతో వివాదాలే శివలింగం ధ్వంసానికి కారణమని తెలిపారు. ద్రాక్షారామ భీమేశ్వర స్వామి ఆలయంలో శివలింగం ధ్వంసం కేసులో రామచంద్రపురం మండలం తోటపేటకు చెందిన శీలం శ్రీనివాస్‌ను అరెస్ట్ చేశామన్నారు. ఇంటి వద్ద ఆలయ ఉద్యోగులతో పంట కాలువ స్థలం వివాదం నేపథ్యంలోనే ఈ సంఘటన జరిగిందని వెల్లడించారు. ఆలయ పూజారి శివలింగానికి పూజ చేయడం చూసి రాత్రి ఒంటిగంట సమయంలో శ్రీనివాస్ శివలింగాన్ని ధ్వంసం చేసినట్లు తెలిపారు. కేసు పూజారి మీదకు వెళుతుందని పక్కా ప్రణాళికతో నిందితుడు శివలింగాన్ని ధ్వంసం చేసినట్లు చెప్పారు. శ్రీనివాస్‌కు ఎటువంటి రాజకీయ నేపథ్యం లేదని ఎస్పీ స్పష్టం చేశారు. అలాగే ఈ కేసును త్వరితగతిన ఛేదించిన పోలీసులకు ఎస్పీ రాహుల్ మీనా రివార్డులు అందజేశారు.

## భార్యపై అనుమానంతో హత్య

భార్యా, భర్తల మధ్య అనుబంధం రోజు రోజుకు క్షీణించిపోతోంది. అనుమానం పెనుభూతంగా మారుతోంది. కట్టుకున్న భార్యను మోసం చేసి వివాహేతర సంబంధాలు పెట్టుకున్న భర్తలు ఉన్నట్లే, భర్తలను మోసం చేస్తున్న భార్యలు కూడా ఉన్నారు. చిన్న చిన్న కారణాలతో దంపతుల మధ్య గొడవలు తారాస్థాయికి చేరుతున్నాయి. ఇక అనుమానం ఉన్న భార్యా,భర్తల సంగతి చెప్పక్కర్లేదు. అనమానం అనే రోగంతో భార్యను భర్త అతి కిరాతకంగా హత్య చేసిన ఘటనలు ఇటీవల చాలానే చూశాం. ఇప్పుడు తాజాగా పల్నాడు జిల్లాలోనూ ఇలాంటి ఘటనే చోటు చేసుకుంది.

## నిస్సహాయ వృద్ధులకు ఆర్థిక సహాయం



**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని డిసెంబర్ 31:**
పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ ప్రాంతానికి చెందిన నిస్సహాయ కుటుంబమైన గాండ్ల రాజం -మల్లమ్మ దంపతులకు వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 25 కేజీల బియ్యం కమాన్ పూర్ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్, వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ డా. సురభి శ్రీధర్ చేతుల మీదుగా అందించారు. అనంతరం సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ మాట్లాడారు. వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు. సంస్థ కార్పొరేషన్ 56డివిజన్ ఆర్గనైజర్ గడవేన సదానందం సతీమణి గడవేన సునిత జన్మదినం పురస్కరించుకొని కమాన్ పూర్ ప్రాంతానికి చెందిన గాండ్ల రాజం- మల్లమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరు తమ తమపెళ్లిరోజు పుట్టినరోజుల సందర్భంగా నిస్సహాయులకు, నిర్భాగ్యులకు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని అన్నారు. అనంతరం నూతనంగా కమాన్ పూర్ సర్పంచ్ గా ఎన్నికైన రంగు సత్యనారాయణ గౌడ్ కు వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆత్మీయ సత్కారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 56వ డివిజన్ ఆర్గనైజర్ గడవేన సదానందం-సునీత పెద్దపల్లి జిల్లా సంస్థ మహిళా విభాగం అధ్యక్షురాలు భూపెల్లి జ్యోతి, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం కమాన్ పూర్ గౌరవ అధ్యక్షులు భూపెల్లి. మల్లేష్, ఆది వరహాస్వామి ఆలయ మాజీ డైరెక్టర్ బొజ్జ నరసింహ చారి. మెడిటేషన్ నిర్వాహకులు తాళ్ళ శంకర్, తో పాటు జక్కుల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాజగృహాలో న్యూ ఇయర్ వేడుకలు...

**– శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**





**కరపత్రం ప్రతినిధి మంథని డిసెంబర్ 31**
పాత సంవత్సరానికి గుడ్‌బై చెప్పుతూ నూతన సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ మంథని పట్టణంలోనిరాజగృహాలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ న్యూ ఇయర్ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కొత్త ఏడాదిలో అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన కోరుకున్నారు. అనంతరం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, సర్పంచ్‌లు, కార్యకర్తలకు, అభిమానులకు, ప్రజలకు ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు 30, 30(ఎ) పోలీసు యాక్ట్

**–నేటి నుండి అమలు జనవరి 31 వరకు కొనసాగింపు**
**–జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్**



**కరపత్రం ప్రతినిధి, సంగారెడ్డి**
శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల పాటు అంటే జనవరి 1వ తేది నుండి 31 వరకు సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీసు యాక్ట్-1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పోలీసుల ముందస్తు అనుమతి లేనిది ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్స్, సభలు, సమావేశాలు నిర్వహించరాదన్నారు. శాంతి భద్రతలకు భంగం కలిగే విధంగా, ప్రజాధనానికి నష్టం కల్గించే, ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూడదన్నారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఈ విషయంలో పోలీసు వారికి సహకరించాలని ఎస్పీ సూచించారు. అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు.

## జోగిపేట నారాయణి షాపింగ్ మాల్ లో లక్కీ డ్రా



–జోగిపేటకు చెందిన దంపతులకు దక్కిన కారు





**కరపత్రం ప్రతినిధి అందోలు (డిసెంబర్ 31,2025)**
జోగిపేట పట్టణంలో దసరా పండుగను పురస్కరించుకుని పట్టణ కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ పక్కనగల సురేందర్ గౌడ్ బిల్డింగ్ ఆవరణలో నారాయణఖేడ్ పట్టణానికి చెందిన అన్నదమ్ములు నారాయణ షాపింగ్ మాల్ ను అక్టోబర్ 22వ తేదీన తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయించారు. పండగల సీజన్ సమయంలో ఈ దుకాణంలో కొనుగోలు చేసిన కస్టమర్ల కోసం నారాయణ షాపింగ్ మాల్ యాజమాన్యం రెనాల్ట్ క్విడ్ కారును బహుమతిగా పెట్టారు. షాపింగ్ మాల్ లో ప్రారంభోత్సవం నుండి డిసెంబర్ 30వ తేదీ వరకు కొనుగోలు చేసిన కస్టమర్ల నుండి కొనుగోలు కూపన్లను వారు ఏర్పాటు చేసిన బాక్సులో.వేయించారు. బుధవారం 31వ తేదీ డిసెంబర్ 2025న మధ్యాహ్నం 1:30 గంటలకు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాన్సర్ సుష్మ భూపతి, ఇన్స్టాగ్రామ్, యూట్యూబర్ జగదీశ్, ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నారాయణి షాపింగ్ మాల్ యాజమాన్యం ఏర్పాటు చేసిన లక్కీ డ్రా బాక్స్ లో నుండి ఒక చీటీ తీశారు. జోగిపేట పట్టణానికి చెందిన గంజి పల్లవి శివకుమార్ లకు ఈ లక్కీ డ్రాలో కారు వారికి సొంతమైంది. ఎంతోమంది నాకొస్తుందని అనుకున్నా, కానీ అదృష్టం ఎవరికో ఒకరికి తలుపు తట్టుతుందనడానికి ఇదే నిదర్శనం అని చెప్పవచ్చు. లక్కీ డ్రా లో కారు గెలిచారన్న సమాచారాన్ని నారాయణి యాజమాన్యం. విజేతలకు సమాచారం అందజేశారు.వెంటనే షాపింగ్ మాల్ వద్దకు వారు చేరుకున్నారు. అక్కడికి వచ్చిన ముఖ్య అతిథులు మరియు యాజమాన్యం వారిని సన్మానించి లక్కీ డ్రా లో గెలుపొందిన కారును వారికి బహుమతిగా అందజేశారు.
ఈ కార్యక్రమంలో నారాయణి షాపింగ్ మాల్ యాజమాన్యం మాజీ కౌన్సిలర్ సురెందర్ గౌడ్, గుర్రం క్రిష్ణ, చుట్టు ప్రక్క గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## లక్ష్మణ రావు భౌతిక కాయానికి నివాళు లర్పించిన టీడబ్ల్యూజేఎఫ్ నేతలు

**–లక్ష్మణ రావు మరణం జర్నలిజానికి తీరని లోటు**



**కరపత్రం ప్రతినిధి హైదరాబాద్,డిసెంబర్ 31:**
అనారోగ్యంతో మరణించిన సీనియర్ జర్నలిస్టు టీకే లక్ష్మణ రావు భౌతిక కాయానికి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్
(టీడబ్ల్యూజేఎఫ్) నాయకులు నివాళులర్పించారు. ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య బుధవారం మధ్యాహ్నం గోపన్నపల్లిలోని జర్నలిస్టు కాలనీలో గల ఆయన నివాసానికి వెళ్లి లక్ష్మణ రావు భౌతిక కాయంపై పూలమాల ఉంచి నివాళులర్పించారు. ఆయనతో పాటు ఫెడరేషన్ రాష్ట్ర కో-కన్వీనర్, ఐఎఫ్ డబ్ల్యూజే కార్యదర్శి పులిపలుపుల ఆనందం, రాష్ట్ర నాయకులు కె.పాండురంగారావు లు కూడా లక్ష్మణ రావు భౌతిక కాయానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శోకసంద్రంలో ఉన్న లక్ష్మణ రావు సతీమణి లక్ష్మీప్రసన్న,కుమారుడు శరత్ చంద్ర లను ఓదార్చారు. సీనియర్ జర్నలిస్టు, ప్రెస్ అకాడమీ మాజీ చైర్మన్,రాష్ట్ర బీసీ కమీషన్ సభ్యులు తిరుమలగిరి సురేందర్, సహ జర్నలిస్టులు రమణ్ రావు, మహారథి దయానంద్,యాజులు,
శ్రీనివాస్ రెడ్డి తదితరులు నివాళులర్పించారు. సాయంత్రం ఫిలిం నగర్ లోని మహాప్రస్థానంలో లక్ష్మణ రావు అంత్యక్రియలు జరిగాయి.

**లక్ష్మణరావు సేవలు మరువలేనివి**
**-మామిడి సోమయ్య**

సీనియర్ పాత్రికేయులు టీకే లక్ష్మణ రావు అత్యంత సౌమ్యుడని, పత్రికారంగంలో ఆయన సేవలు మరువలేనివని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య కొనియాడారు. దాదాపు నలభై ఏళ్లకు పైగా జర్నలిజం వృత్తిలో పలు ప్రముఖ పత్రికల్లో పని చేసిన లక్ష్మణ రావు ఎంతోమంది జర్నలిస్టులకు చేయూతనిచ్చారని, అనేక మందికి అక్షరాలు నేర్పించి ఉత్తమ జర్నలిస్టులుగా తీర్చిదిద్దారని అన్నారు.ఉదయం, వార్త, సాక్షి దినపత్రికల్లో ఉన్నత పదవుల్లో పనిచేసిన ఆయన ఎంతో మంది జర్నలిస్టులకు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో జర్నలిస్టుల పక్షాన నిలిచి ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ స్థాపనకు తోడ్పడ్డారని ఆయన గుర్తు చేశారు. లక్ష్మణ రావు మరణం పత్రికా రంగానికి, జర్నలిజం వృత్తికి తీరని లోటని పేర్కొంటూ నివాళులర్పించారు.

## జమ్మికుంట వ్యవసాయ మార్కెట్‌లో పత్తి ధరల నిర్ణయం

**– రైతులకు కీలకంగా మారిన నూతన సంవత్సరానికి ముందు మార్కెట్ పరిస్థితి**



**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట డిసెంబర్ 31**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో బుధవారం రోజున వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో పత్తి ధరలను అధికారికంగా నిర్ణయించడం జరిగింది. నూతన సంవత్సరానికి ముందు రోజు కావడంతో రైతులు పెద్ద ఎత్తున తమ పత్తి పంటను మార్కెట్‌కు తరలించగా, మార్కెట్ ప్రాంగణం ఉదయం నుంచే కొనుగోలు%-%అమ్మకాల సందడితో కిటకిటలాడింది.
తేది : 31%-12-%2025 (బుధవారం)
ఈ రోజున జమ్మికుంట మార్కెట్‌కు పరిసర మండలాలు, గ్రామాల నుంచి రైతులు తమ పంటను వాహనాల్లో తీసుకువచ్చారు. తెల్లవారుజామునే మార్కెట్‌కి చేరుకున్న రైతులు ధరలపై ఆసక్తిగా ఎదురుచూశారు. మార్కెట్ కమిటీ అధికారులు పత్తి నాణ్యతను పరిశీలించి, బరువు ఆధారంగా ధరలను నిర్ణయించారు.
మార్కెట్‌కు వచ్చిన పత్తి వివరాలు
కాటన్ విడి పత్తి :
మార్కెట్‌కు వచ్చిన మొత్తం క్వింటాళ్లు : 203
మార్కెట్‌కు వచ్చిన వాహనాలు : 23
నాణ్యత ఆధారంగా నిర్ణయించిన ధరలు :
గరిష్ఠ ధర : రూ. 7,400
మధ్యస్థ ధర : రూ. 7,200
కనిష్ఠ ధర : రూ. 6,900
నాణ్యత ఉన్న పత్తికి గరిష్ఠ ధర లభించగా, సాధారణ నాణ్యత ఉన్న పత్తికి మధ్యస్థ ధర, తక్కువ నాణ్యతకు కనిష్ఠ ధర నిర్ణయించినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు. ధరలు ఆశించిన స్థాయిలో లేకపోయినా, ప్రస్తుతం మార్కెట్ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుంటే సరాసరి ధరలు ఉన్నాయని అధికారులు పేర్కొన్నారు.
కాటన్ బ్యాగ్స్ :
మార్కెట్‌కు వచ్చిన క్వింటాళ్లు : 00
మార్కెట్‌కు వచ్చిన రైతులు : 00
నిర్ణయించిన ధరలు : నిల్
ఈ రోజున కాటన్ బ్యాగ్స్ రాకపోవడంతో వాటికి ధరలు నిర్ణయించలేదని మార్కెట్ వర్గాలు స్పష్టం చేశాయి.
రైతుల స్పందన
మార్కెట్‌లో ధరలపై రైతులు మిశ్రమ స్పందన వ్యక్తం చేశారు. కొంతమంది రైతులు నాణ్యమైన పత్తికి మంచి ధర రావడంతో సంతృప్తి వ్యక్తం చేయగా, మరికొందరు సాగు ఖర్చులు, విత్తనాలు, ఎరువులు, కూలీల ఖర్చులు పెరిగిన నేపథ్యంలో ఈ ధరలు సరిపోవడం లేదని వాపోయారు. పత్తికి మరింత మద్దతు ధర పెంచాలని, ప్రభుత్వ జోక్యం ఉండాలని రైతులు డిమాండ్ చేశారు.
మార్కెట్ కమిటీ అభిప్రాయం
వ్యవసాయ మార్కెట్ కమిటీ అధికారులు మాట్లాడుతూ, ప్రస్తుతం మార్కెట్ పరిస్థితులు, కొనుగోలు దారుల డిమాండ్, నాణ్యతను బట్టి ధరలు నిర్ణయించబడినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో పత్తి రాకలు పెరిగితే ధరల్లో మార్పులు ఉండే అవకాశం ఉందని కూడా వెల్లడించారు.
మొత్తంగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్‌లో నూతన సంవత్సరానికి ముందు జరిగిన ఈ పత్తి ధరల నిర్ణయం రైతులకు దిశానిర్దేశం చేసే అంశంగా, మార్కెట్ పరిస్థితులను అర్థం చేసుకునే కీలక సమాచారంగా మారింది. రైతులు భవిష్యత్ ధరలను గమనిస్తూ, తమ పంట విక్రయంపై నిర్ణయం తీసుకునే పరిస్థితి నెలకొంది.

## బండి సంజయ్ కు వినతిపత్రం సమర్పించిన జాడి బాల్రెడ్డి

**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 31**
కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ ని బిజెపి పశ్చిమ జోన్ కన్వీనర్ జాడి బాలారెడ్డి ఆధ్వర్యంలో రేకుర్తి పట్టా భూములు రిజిస్ట్రేషన్ చేయాలని ,అలాగే రేకుర్తి భూములను నిషేధిత 22 (A) లో చేర్చడాన్ని వెంటనే తొలగించే విధంగా గ్రామ రైతులకు పట్టాదారులకు ప్లాట్ల యజమానులకు న్యాయం చేయాలని వినతిపత్రం ఇస్తూ అదే విధంగా గత సంవత్సరం నుండి రైతులు భూములు కొనుగోలు చేసుకుని వ్యవసాయము చేసుకుంటూ నివసిస్తున్నారని తెలిపారు .కొనుగోలు చేసిన రైతులు అవసర నిమిత్తం ప్లాట్లుగా విభాజించుకొని అమ్ముకున్నారు అని ,ఇప్పుడు రేకుర్తి పట్టా భూములను నిషేధిత జాబితాలో చేర్చడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారనీ ,వెంటనే పట్టా భూములను రిజిస్ట్రేషన్ చేసే విధంగా చర్యలు చేపట్టాలని విన్నవించారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో



పార్లమెంట్ కన్వీనర్ ప్రవీణ్ రావు ,మాజీ కార్పొరేటర్ ఏదుల రాజశేఖర్ ,ఐక్యవేదిక కన్వీనర్ పాశం మోహన్ రెడ్డి, బండ రమణ రెడ్డి, అందే శ్యాంసుందర్, గోదరి నరేష్, రవీందర్ ,పచునూరి నరేందర్, ఆకుల క్రిష్ణ, పిచర విష్ణు, ప్రసాద్ రావు, మధవ రావు, తదితరులు పాల్గొన్నారు

# అటెన్షన్ ఆదాయం మాయలో గీత దాటిపోతున్న ఇన్‌ఫ్లూయన్సర్స్

సోషల్ మీడియా ప్రభావం పెరిగిన తర్వాత 'ఇన్‌ఫ్లుయెన్సర్' సంస్కృతి వేగంగా విస్తరించింది. కానీ కొంత మమంది భావ ప్రకటనా స్వేచ్ఛను ఆసరాగా చేసుకుని కొందరు బాధ్యతారహితంగా వ్యవహరిస్తుండటం సమాజానికి ఆందోళన కలిగించే విషయంగా మారుతోంది. భారత రాజ్యాంగం మనకు భావ ప్రకటనా స్వేచ్ఛను కల్పించింది, కానీ అది పరిమితులు లేనిది కాదు. ఒక ఇన్‌ఫ్లుయెన్సర్‌కు లక్షలాది మంది ఫాలోవర్లు ఉన్నప్పుడు, వారు మాట్లాడే ప్రతి మాట సమాజంపై, ముఖ్యంగా యువతపై బలమైన ముద్ర వేస్తుంది. కేవలం వ్యూస్ కోసం, సంచలనం కోసం దేశ ప్రతిష్టను దిగజార్చడం లేదా మతపరమైన మనోభావాలను గాయపరచడం చేస్తున్నారు. సమాజాన్ని కించ పరుస్తున్నారు.




### విలువల కంటే క్లిక్ బేట్ కే ప్రాధాన్యత:

ప్రస్తుతం సోషల్ మీడియాలో అటెన్షన్ ఎకానమీ నడుస్తోంది. అంటే ఎవరికైతే ఎక్కువ అటెన్షన్ వస్తుందో వారికి అంత ఆదాయం వస్తుంది. ఈ క్రమంలో వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం, దేవుళ్లను కించపరచడం లేదా వ్యవస్థలను తప్పు పట్టడం , వావి వరుసలు లేని జోకుల ద్వారా త్వరగా పాపులారిటీ సంపాదించవచ్చని కొందరు భావిస్తున్నారు. ఈ షార్ట్ కట్ పద్ధతి వల్ల సమాజానికి తప్పుడు సంకేతాలు వెళ్తున్నాయి. విద్వేషం పెరగడమే కాకుండా, తప్పుడు సమాచారం వేగంగా వ్యాపిస్తోంది. బాధ్యతాయుతమైన ఇన్‌ఫ్లుయెన్సర్లు సమాజానికి దిశానిర్దేశం చేయాలి కానీ, దారి తప్పించకూడదు.

### చట్టాలు వర్తిస్తాయి !

సోషల్ మీడియా అంటే చట్టాలకు అతీతమైన ప్రపంచం కాదు. ఐటి చట్టం , కొత్తగా వస్తున్న డిజిటల్ మీడియా నిబంధనల ప్రకారం.. దేశ సార్వభౌమాధికారానికి, ప్రజా శాంతికి భంగం కలిగించే విధంగా ప్రవర్తించే వారిపై కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉంది. ఇటీవల కాలంలో చాలా మంది ఇన్‌ఫ్లుయెన్సర్లు కోర్టు మెట్లు ఎక్కడం, వారి అకౌంట్లు డిలీట్ అవ్వడం మనం చూస్తున్నాం. వ్యక్తిగత ఎదుగుదల కోరుకోవడంలో తప్పు లేదు కానీ, అది సమాజ క్షేమానికి వ్యతిరేకంగా ఉండకూడదు. నా అన్వేషణ..అన్వేష్ ఒక్కడే కాదు.. చాలా మంది ఉన్నారు.

### వీక్షకుల బాధ్యత కూడా ముఖ్యం

ఇన్‌ఫ్లుయెన్సర్ల దారి తప్పడానికి వీక్షకులు ఇచ్చే ప్రోత్సాహం కూడా ఒక కారణం. వివాదాస్పద కంటెంట్‌ను చూసినా, షేర్ చేసినా వారికి మరింత బలం చేకూరుతుంది. సమాజానికి మేలు చేసే, జ్ఞానాన్ని పంచే వ్యక్తులను ఆదరించడం ,తప్పుడు దారిలో నడిపించే వారిని డిజిటల్ బాయ్ కాట్ ద్వారా తిరస్కరించాలి. అలా చేస్తే సోషల్ మీడియాలో ఒక ఆరోగ్యకరమైన వాతావరణాన్ని తీసుకురాగలం. ప్రతి ఇన్‌ఫ్లుయెన్సర్ తన కెమెరా ముందు మాట్లాడే ముందు, తన మాట లక్షలాది ఇళ్లలోకి చేరుతుందనే కనీస సామాజిక బాధ్యతను గుర్తించాల్సి ఉంది. సోషల్ మీడియా యుగంలో విలువల్ని కాపాడుకోవడం చాలా కష్టం. కానీ అదే కారణంతో అన్నీ తెంపేసుకుని రోడ్డు మీద పడిపోకూడదు.

# రాజ్యాంగం లోనీ చట్టాలు ఎవరిని రక్షిస్తున్నాయి..?

**– పోలీస్ భాస్ ఆదేశాలు ప్రకటనల కే పరిమితం**
**– రిసాట్స్ నందు యదేచ్ఛగా మారు మ్రోగుతున్న డీజేల గోల – గోల**





**కరపత్రం ప్రతినిధి వికారాబాద్ డిసెంబర్, 31**
రాజ్యాంగం నందు పొందు పర్చిన చట్టాలను మంచివారి కంటే తప్పుచేసిన వారికే ఎక్కువగా ఉపయోగ పడుతున్నాయని విద్యావంతులు, పరశీలకులు ఆందోళన చెందుతున్నారు.
వికారాబాద్ జిల్లాలో కొత్త సంవత్సరం వేడుకలు జరుపు కొనేందుకు ప్రభుత్వం పోలీస్ శాఖ ద్వారా నియమాలు, నిభందనలు పాటించాలని, మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయం నందు విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఎస్పీ స్నేహ మెహ్ర జిల్లా పరిధిలో నూతన సంవత్సరం వేడుకలు జరుపుకొనే వారందరు, రిసాట్స్, ఫామ్ హౌస్ లు, హొటల్స్, బార్ & రెస్టారెంట్స్ ఈవెంట్స్ నిర్వహించే తాత్కాలిక టెంట్స్, గుడారల యందు జరుపుకునే వేడుకల్లో డీజేల చప్పుడు, మత్తుపధార్తాలు, అస్లీల నృత్యాలు, తాగి వాహనాలు నడపరాదని ఎస్పీ ఆదేశించారు. ఈ ఆదేశాల ను బేకాతర్ చేస్తూ కొందరు వ్యక్తులు రిసాట్స్, ఫామ్ హౌస్ ల నందు డీజేలు పెట్టి అనంతగిరుల చుట్టురా వెలసిన రిసాట్స్ నందు యదేచ్ఛగా అడవిలో ని జంతువులు, సమీపంలో ఉన్న గ్రామాలలో శబ్దము హొరెత్తిస్తూ బుధవారం మధ్యాహ్నం లోపే న్యూ ఇయర్ వేడుకలు జోరందుకున్నాయి. ఈ తాతంగాన్ని కళ్ళ తో చూస్తూ... చెవులకు వినవచ్చిన అదుపులో పెట్టాల్సిన పోలీస్ యంత్రాంగం తమకు కనపడలేదు, వినపడలేదు, చూడనులేదు, చూచిన తామేమి చేయలేము అన్నట్లుగా వదిలి వేస్తున్నారు... అంటూ పలుగ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. రిసార్ట్స్ యాజమాన్యలతో పోలీసులు ములాకత్ అయ్యారని, ప్రతి సంవత్సరం ఇదే తంతు అంటూ సర్దుకుపోవడమే మావంతు ప్రశ్నిస్తే తమపై ప్రతాపం చూపుతారనె భయాన్ని వ్యక్తతం చేస్తున్నారు. వికారాబాద్ అంతగిరులు ఒక్కపుడు ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లిందని చరిత్రలో చదువుకుంటే, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రము ఏర్పడ్డాక గిరుల పరిసరాల ప్రాంతాలలో విలాసవంతమైన రిసాట్స్, ఫామ్ హౌస్ కల్చర్ పెరిగింది. ఈ ప్రాంతం హైదరాబాద్ కు దగ్గరలో ఉన్నందున కాంక్రిట్ జంగల్ నందు జీవిస్తున్న జనాలు బోరుకొట్టి సరదాగా కొందరు, సక్కిచేసుకొని దోస్తులు కొందరు వస్తున్నారు. ఇదే అవకాశంగా భావించిన కొందరు అనుమతులు లేకుండా రిసాట్స్ పేరుతో తాత్కాలిక దేరాలు వేసి అక్రమంగా వ్యాపారం చేస్తున్నారు. ఈ గుడారల్లో ఈవెంట్స్ ల పేరుతో అమ్మాయిలు అస్లీల నృత్యాలు, తోపాటు వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి, కొన్నిసార్లు సార్లు ఎస్ ఓ టి పోలీసుల టీమ్ పైనే దాడికి దిగిన సంఘటలు జరిగినప్పటికి, పొలిటికల్ వత్తిడితో కేసులు మ్యాపిచేసినట్లు, ఎఫ్ ఐ ఆర్ ను చెత్త బుట్టలో వేసిన సంఘటనలు ఉన్నాయి. రిసాట్స్ నిర్వాహకులు వారి పలుకుబడిని ఉపయోగించి కేసులు లేకుండానే అరెస్ట్ అయ్యిన వ్యక్తులు బయటికి వచ్చినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈవెంట్ తరువాత సరదాల కోసం వచ్చిన పర్యాటకులను అనంతగిరి అడవులకు రాత్రిపూట పంపే యోచనలో రిసార్ట్స్ యాజమాన్యం ముందస్తు ప్రణాళికలు వేసుకుంనట్లు సమాచారం. వచ్చే జంటలకు ముందుగానే టార్చ్ లైట్లు పంపిణీ చేసింట్లు తెలిసింది. కోటిపల్లి మండలం: మోత్కుపల్లి, దారుర్ మండలం: కేరెల్లి,సర్పంపల్లి,జైదు పల్లి,గొట్టిముక్కల, ఇబ్బనూరు, నర్సాపూర్, గడ్డమీది గంగారం, కుక్కిందా, మున్నూరు సోమారం, నాగసాన్ పల్లి, కోట్ పల్లి, సర్పన్ పల్లి చెరువుల సమిపాల్లో జోరుగా న్యూ ఇయర్ వేడుకలు ఇల్లిగల్గా మద్యం అమ్మే అనుమతులు లేకుండానె ఏరులై పారనుందని స్థానికులు చెప్పటం కోసమేరుపు. దారూర్ పోలీస్ స్టేషన్లో సిబ్బంది తక్కువ పరిది ఎక్కువకావడం తో నిఘా కొరవడిందని, ఎక్కువ రిసాట్స్ పామ్ హౌస్ లు ఈ పిఎస్ పరిధిలో ఉన్నాయి. న్యూ ఇయర్ వేడుకలకు వికారాబాద్ చుట్టూరా ఉన్న అన్ని రిసార్ట్ లలో డీజేలు సిద్ధంగా ఉన్నాయి, పోలీస్ అధికారుల ఆదేశాలు కేవలం ప్రకటనలకే పరిమితం అని ప్రజల్లో చర్చ జరుగుతుంది. పోలీసులు తమపై ఉన్న ఆరోపనల్ని తొలగించు కోవాలంటే 2026 లో నిర్వహించే వేడుకల్లో తప్పుచేసిన వారిపై ఉక్కుపాదం మోపితే తప్పా... రక్షక భట నిలయాలపై నమ్మకం ఏర్పడదని పలు గ్రామాల యువత పేర్కొంటున్నారు. గతం 2024 డిసెంబర్ 31 రాత్రి కి ముందు రోజు పోలీసులు ఇలాంటి ప్రకటనలు చేశారు. కానీ క్షేత్ర స్థాయిలో అక్రమంగా అన్ని కతువులు జరిగాయాని, 2026 లో నూతన ఎస్పీ గారు కొత్త ఓరవడి తో ముందుకు వెళ్లుతారని అందరు ఆశిస్తున్నారు.

# కొత్త సంవత్సరం వేడుకలు.. మందుబాబులకు సీపీ సజ్జనార్ హెచ్చరిక

**– మద్యం తాగి వాహనాలతో రోడ్లపైకి వస్తే ఉపేక్షించేది లేదన్న సజ్జనార్**
**– భారీ జరిమానాతో పాటు వాహనాలను జప్తు చేస్తామని హెచ్చరిక**
**– ర్యాష్ డ్రైవింగ్, న్యూసెన్స్ చేస్తే కఠిన చర్యలు ఉంటాయన్న సజ్జనార్**



మద్యం సేవించి వాహనాలతో రోడ్లపైకి వస్తే ఉపేక్షించేది లేదని, అలాంటి వాహనాలను జప్తు చేస్తామని హైదరాబాద్ సీపీ సజ్జనార్ హెచ్చరించారు. నూతన సంవత్సరం వేడుకల నేపథ్యంలో సజ్జనార్ మద్యం సేవించి వాహనాలు నడిపేవారికి, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారికి కీలక సూచనలు జారీ చేశారు. నగరంలోని 120 ప్రాంతాల్లో ఈ రాత్రి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపడతామని అన్నారు. మద్యం తాగి పట్టుబడితే భారీ జరిమానా విధించడంతో పాటు వాహనాలను జప్తు చేస్తామని స్పష్టం చేశారు. జైలు శిక్ష, డ్రైవింగ్ లైసెన్స్ రద్దు వంటి చర్యలు చేపడతామని పేర్కొన్నారు. అతివేగంగా, ప్రమాదకరంగా వాహనాలు నడపడం, బహిరంగ ప్రదేశాల్లో అసభ్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సజ్జనార్ హెచ్చరించారు. నూతన సంవత్సరం వేడుకలను ఒక మధుర జ్ఞాపకంగా మలుచుకోవాలని, విషాదంగా మార్చుకోవద్దని హితవు పలికారు.

### భారీ వాహనాలపై నిషేధం

నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో హైదరాబాద్ నగరంలో పోలీసులు ఆంక్షలు విధించారు. ఫ్లైఓవర్లు మూసివేయనున్నారు. భారీ వాహనాల ప్రవేశంపై ఈ రాత్రి నుంచి నిషేధం అమలులోకి వస్తుంది. ట్యాంక్‌బండ్, నెక్లెస్ రోడ్డులో వాహనాలకు అనుమతి లేదని పోలీసులు తెలిపారు. ఈవెంట్స్ జరిగే ప్రాంతాల్లో కూడా ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేయనున్నారు.
ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించుకోవాలని పోలీసులు సూచించారు. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ల పరిధిలో అర్ధరాత్రి ఆకస్మిక తనిఖీలు చేపట్టనున్నారు. న్యూ ఇయర్ వేడుకల నేపథ్యంలో మహిళల భద్రతకు షీ టీమ్స్ విధుల్లో ఉండనున్నాయి.

# ఉద్యోగులు అంకితభావంతో విధులు నిర్వర్తించాలి

**– ఐపిఎం డైరెక్టర్ డాక్టర్ సి.శివలీల**





**కరపత్రం ప్రతినిధి హైదరాబాద్,డిసెంబర్ 31:**
నిజాయితీ, నిబద్ధతతో విధులను నిర్వర్తించాలని ఐపిఎం డైరెక్టర్ డాక్టర్ సి.శివలీల అన్నారు. అప్పుడే ప్రజల్లో మంచి గుర్తింపు లభిస్తుందని తెలిపారు. నారాయణగూడ లోని ఐపిఎంలో ల్యాబ్ అటెండెంట్గా 33 సంవత్సరాలు పనిచేసి పదవి విరమణ పొందిన కె. సబిత విడ్కోలు సమావేశం టిఎన్జీవోస్ ఐపిఎం యూనిట్ అధ్యక్షుడు ఎం.శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ సి.శివలీల మాట్లాడుతూ విధి నిర్వహణలో చిత్తశుద్ధితో పని చేసిన ఉద్యోగులకు గుర్తింపు దానంతట అదే వస్తుందని పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం ఉద్యోగులు తమవంతు సమాజసేవలో భాగస్వాములు కావాలని ఆమె సూచించారు. సబిత అంకిత భావం గల ఉద్యోగి అని కొనియాడారు. ఈ సమావేశంలో సబితను ఉద్యోగులు, సన్నిహితులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఐపిఎం ఆడ్మినిస్ట్రేటివ్ అనిల్కుమార్, డాక్టర్ విజయశాంతి, టీఎన్జీవోస్ ఐపిఎం కార్యదర్శి ప్రదీప్, ప్రశాంత్, శరత్, మౌనిక, పద్మ, రమేష్ బాబు, సాయిలు, సత్యనారాయణ రెడ్డి, హరిప్రియా, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ దేవాలయంలో వైకుంఠ ఏకాదశి పూజలు



**కరపత్రం ప్రతినిధి హైదరాబాద్,డిసెంబర్ 31:**
పవిత్రమైన వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా.. తెలంగాణ బజరంగ్ సేన అధ్యక్షులు ఎన్.ఆర్. లక్ష్మణ్ రావు ఆధ్వర్యంలో గౌలిగూడ లోని శ్రీరామ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎన్.ఆర్. లక్ష్మణ్ రావు ఈ సందర్భంగా శ్రీరాముని దివ్య ఆశీస్సుల కోసం ప్రార్థించి, ప్రగాఢ భక్తి శ్రద్ధలతో పూజలు, అర్చనలు చేశారు. తెలంగాణ ప్రజలు, దేశ ప్రజలు శాంతి, సౌభాగ్యం, శ్రేయస్సు కోసం ఆయన ప్రార్థించారు. బలమైన ఆధ్యాత్మిక విశ్వాసాన్ని, భారతదేశ సాంస్కృతిక, మతపరమైన సంప్రదాయాల పట్ల ఆయనకున్న నిబద్ధతను ప్రతిబింబింపచేశారు. రాజు యాదవ్, కిరణ్, దీక్షిత తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి ఆలయంలో ఘనంగా మహా పడిపూజ,అరాట్ ఉత్సవం...



**కరపత్రం ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్‌పల్లి వివేకానంద నగర్ కాలనీలోని శ్రీ అయ్యప్ప స్వామి ఆలయం 34వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని, ఆలయ చైర్మన్ వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండల పూజా కార్యక్రమాల్లో భాగంగా బుధవారం హరిహరపుత్ర శ్రీ అయ్యప్ప స్వామి ఉత్సవ మూర్తి విగ్రహానికి ఆరాట్ ఉత్సవం ఘనంగా నిర్వహించి పడి పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో మహా పడిపూజ కార్యక్రమంతో పాటు 18 కరశాల పూజ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్, బిజెపి సీనియర్ నాయకులు కార్పొరేటర్లు పెద్ద ఎత్తున భక్తులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా భక్తులందరూ మహా పడి పూజలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించడంతో పాటు అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రజల పట్ల సేవాభావం పార్టీ పట్ల అంకిత భావం ఉన్నవారిని గెలిపించుకోండి... టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్





**కరపత్రం ప్రతినిధి కూకట్పల్లి**
పార్టీ పట్ల అంకితభావం పేద ప్రజల పట్ల సేవా భావం ఉన్న వ్యక్తులనే రానున్న జిహెచ్ఎంసి ఎన్నికల్లో కార్పొరేటర్లుగా గెలిపించుకోవాలని టి పి సి సి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండిరమేష్ పిలుపునిచ్చారు. అయన బుధవారం నియోజకవర్గ పరిధిలోని బేగంపేట డివిజన్ ప్రకాష్ నగర్ లో స్థానిక నాయకులతో కలిసి సమస్యలపై పాదయాత్ర నిర్వహించారు. తన దృష్టికి వచ్చిన వాటర్ డ్రైనేజీ వంటి సమస్యలపై అప్పటికప్పుడే సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి వెంటనే సమస్య పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు .డివిజన్ లు చిన్నవి కావడం వల్ల పనులు త్వరగా పూర్తవుతాయని అధికారులు అందుబాటులో ఉంటారని రమేష్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమం కార్యక్రమాలు పట్ల ప్రజలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ పట్ల ఆకర్షితులవుతున్నారని తద్వారా ప్రజల్లో సానుకూలత పెరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మయ్య ,రమేష్, బాలు, టోచర్ , జాన్,నర్సింగ్ రావు,రమాదేవి ,విశాల్, కరుణాకర్ ,భరత్, పర్వీజ్ ,సురేష్ ,అలీ ,అరుణ్, నరేష్, శ్రావణ్ , ముఫ్తీ అమర్, ఆలం, హాఫీజ్ రహ్మతుల్, ఇమ్రాన్, అజీమ్, మునావర్, ఇర్షాద్, షారుక్, సికందర్, సోహలి ,ఇమితాజ్, హాఫీజ్, దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుబంధు వెయ్యరా...?

**– డిసెంబర్ నెల లాస్ట్ వచ్చిన రైతుబంధు వేయలేని అసమర్ధత ప్రభుత్వం..**
**– అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున...**
**– రైతులను వేధిస్తున్న రేవంత్ రెడ్డి............**



రేవంత్ రెడ్డి మీరు అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న కూడా ఇంతవరకు రైతుబంధు వేయకుండా కనీసం యూరియా బస్తాలు ఇవ్వకుండా, రైతులను ఎన్ని రోజులని గోసపెడతారు. మీకు నిజంగా రైతులపై ప్రేమ ఉంటే జనవరి ఫస్ట్ కు రైతుబంధు వేయండి. రైతులు ఈ యాసంగి పంటలో, వరి నాట్లు వేసుకుంటారు కాబట్టి యూరియా బస్తాలు సప్లై చేయండి. అని టి ఆర్ యెస్ పార్టీ ఉమ్మడి పాలమూరు జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి అంగడి బస్వరాజు డిమాండ్ చేసారు. మీరు అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కెసిఆర్ ని టార్గెట్ చేసుకొని తిట్టడం తప్ప మీరు చేసింది ఏమీ లేదు. అసెంబ్లీలో ప్రతిపక్ష పార్టీ నాయకులు ఆరు గ్యారెంటీల గురించి మరియు 420 హామీల గురించి అడుగుతే, పండ పెట్టి తొక్కుతా, పేగు మెడల వేసుకుని ఊరేగుతా! లాగులో తొండలు విడుస్తా!! అనే మాటలు మరిచిపోయి, ఇప్పటికైనా నూతన సంవత్సరంలో, ఆరు గ్యారెంటీలు 420 హామీ లు, అమలు చేసే విధంగా మీకార్యచరణ ఉండాలని, భారత రాష్ట్ర సమితి తరపున డిమాండ్ చేస్తున్నామ